# మొదటి 400 సంవత్సరాలలో క్రైస్తవ్యం యొక్క వ్యాప్తి

పిల్లలకు బోధించే వారు **H4b** చదవాలి.

**1. మీ సంఘానికి క్రైస్తవ్యం యొక్క చరిత్రను బోధించడానికి ప్రార్థన మరియు దేవుని వాక్యంతో మిమ్మల్ని సిద్ధపర్చుకొండి.**

**ప్రార్థన:** "ప్రియమైన యేసయ్యా నీవు ఈ లోకంలో ఏం చేస్తున్నావో చరిత్ర ద్వారా మేం నేర్చుకోవడానికి సహాయం చేయి."

**గమనిక:** క్రీస్తు మరణించి పునరుత్థానుడైన తర్వాత 400 సంవత్సరాల వరకు క్రైస్తవ్యం రోమా సామ్రాజ్యపు వివిధ పట్టణాలలోనూ, నగరాలలోనూ, ఆసియా మరియు ఐరోపా ఖండాలలోనూ విస్తరించింది. రోమా అధికారులు క్రైస్తవులను హింసించి క్రైస్తవ్యాన్ని అణచివేయడానికి ప్రయత్నించారు. ఎంతో మంది క్రైస్తవులను చంపేశారు. కాని యేసును గూర్చిన సువార్త ఆయన చెప్పినట్టుగా అంతకంతకూ వ్యాపిస్తూనే వచ్చింది.

**మత్తయి 24:14;28:18** మరియు **అ॥కా 1:8**లలో యేసు తన్ను గూర్చిన సువార్త విషయంలో ఏమన్నాడో కనుగొనండి.

- ఏ దేశాలు మరియు ఏ జనాంగాలు సువార్తను వింటాయి? *(మత్తయి 24:14)*
- ఈ లోకాంతము కంటె ముందు ఏం జరగాలి? *(మత్తయి 24:14)*
- విశ్వాసులమైన మనలను ఇతర జనుల యొద్దకు పంపే అధికారం ఎవరికుంది? *(మత్తయి 28:18)*
- మన మెక్కడికి వెళ్ళి యేసుకొరకు క్రొత్త శిష్యులను తయారుచేయాలి? *(మత్తయి 28:19)*
- సువార్త ఎంతవరకు వ్యాపిస్తూ ఉంటుంది? *(మత్తయి 28:20)*
- ఎక్కడికి సాక్షులుగా వెళ్ళాలని యేసు చెప్పాడు *(అ॥కా 1:8)*

**అ॥కా 7:59–8:5లో మిషనెరీలు లేకుండా క్రైస్తవ్యం ఎలా వ్యాపించిందో కనుగొనండి.**

- స్తెఫను వంటి కొంతమంది క్రైస్తవులకు ఏం జరిగింది? *(7:59, 60)*
- యెరూషలేంలోని సంఘానికి ఏం సంభవించిది? *(8:1)*
- క్రైస్తవులెక్కడికి వెళ్ళారు? *(8:1)*
- వారి స్థానిక సంఘంలోని సభ్యులను సౌలు ఏం చేశాడు? *(8:3)*
- ఇతర పట్టణాలలో క్రైస్తవులేం చేశారు? *(4 మరియు 5)*

**గమనిక:** ఆ తర్వాత సౌలు క్రైస్తవుడయ్యాడు, మిషనెరీగా మారాడు. అతని పేరు పౌలుగా మార్చుకొన్నాడు. హింస అనేది రెండు రకాలుగా ఉంది. క్రైస్తవులను ద్వేషించేవారు వారిని హింసించడం ఒకటయితే వారు యేసును ప్రేమించినందుకు పొందిన చట్టపరమైన హింస మరొకటి.


**అ॥కా 14:21–23లో మిషనెరీలు క్రైస్తవ్యాన్ని ఎలా వ్యాప్తి చేశారో చూడండి.**

- మిషనెరీలు ఎటువంటి ప్రదేశాలకు వెళ్ళారు? *(21)*
- ఆ పట్టణాలలో వారేం చేశారు? *(22)*
- వారి సందేశాలలోని అంశమేది? *(23)*
- ప్రతి పట్టణంలో వారు ఎటువంటి సహవాసాలను స్థాపించారు? *(23)*
- ఆ క్రొత్త సహవాసాలకు ఎటువంటి నాయకులు పరిచర్య చేశారు? *(23)*

అపొస్తలుడైన పౌలు తన మిషనెరీ పరిచర్యను గూర్చి ఏం వ్రాశాడో రోమా 15:18–21లో చూడండి.

- క్రీస్తుకు ఎవరు విధేయులయ్యారు? *(18)*

- పౌలు యొక్క క్రియాశీలత ఎటువంటిది? *(19)*
- అతడు యెరూషలేం నుండి ఎక్కడికెళ్ళాడు? *(19)*
- అతడు ఎటువంటి ప్రదేశాలకు వెళ్ళడానికి ఇష్టపడ్డాడు? *(20)*
- నిర్లక్ష్యం చేయబడిన ప్రజలను గూర్చి దేవుడేమి వాగ్దానం చేశారు? *(21)*




యేసును గూర్చిన సువార్త రోమా సామ్రాజ్యమంతా విస్తరించింది. క్రైస్తవులు బందీలుగా ఇతర పట్టణాలకు వెళ్ళినప్పుడు సువార్త అక్కడ కూడా వ్యాపించింది. యేసును నమ్మని అధికారులు క్రైస్తవులను హింసించినప్పటికీ, రోమా సామ్రాజ్యంలో అధికభాగం క్రైస్తవ రాజ్యమైంది ఎందుకంటే :

- క్రైస్తవులు స్త్రీల ఆరోగ్య పరిరక్షణను ప్రాముఖ్యమైనదిగా ఎంచి గర్భస్రావాలను వ్యతిరేకించారు.
- క్రైస్తవులు భ్రూణహత్యలను వ్యతిరేకించారు గనుక ఎక్కువ మంది పిల్లలుండేవారు.
- క్రైస్తవులు అనారోగ్యంగా ఉన్నవారికి సేవచేసి ఆదుకొనేవారు గనుక ఎంతోమంది బ్రతికారు.
- క్రైస్తవులు స్త్రీలను గౌరవించారు వారికి కావల్సిన సంరక్షణ కల్పించారు.
- క్రైస్తవులు నగరాలలోని ప్రజల మధ్య ఐక్యతను కలిగించడం ద్వారా వివిధ రకాల మనుషులలో ఏకత్వాన్ని సాధించారు.
- క్రైస్తవులు విధవరాండ్రను, అనాథలను ఆదరించారు.
- క్రైస్తవులు వివాహంలో నమ్మకంగా ఉన్నారు గనుక అధికంగా పంచారు, అధిక జీవన పరిమితిని పొందారు.
- క్రైస్తవులు జీవితాన్ని గౌరవించారు మానవ హుందాతనాన్ని పెంచారు.
- క్రైస్తవులు క్రొత్త నిబంధనను పాటించారు. కృప మరియు పరిశుద్ధాత్మల ద్వారా జీవించారు.

## ఉల్ఫాలు మరియు గోత్‌లు

మొదటి నాలుగు శతాబ్దాంలో రోమీయులు కానివారు రోమా సామ్రాజ్యంలోకి ప్రవేశించసాగారు. గోత్ జాతికి చెందిన బందిపోట్లు ఉల్ఫా అనే ఒక యౌవన రోమీని రోమేనియా లోని డానుబే నది దగ్గరగల తమ దేశానికి బందీగా తీసుకొని వెళ్ళారు. అక్కడ అతడు క్రైస్తవుడయ్యాడు. వారతన్ని చదివించారు. ఆ తర్వాత అతడు టర్కీలోని కాన్‌స్టాంటినోపుల్‌లో బిషప్‌గా అభిషేకించబడ్డాడు. అయితే అతడు తిరిగి గోత్‌ల వద్దకు వచ్చివారి జీవన విధానాన్ని తనదిగా చేసుకొని 40 సంవత్సరాల పాటు వారికి సువార్తనందిస్తూ ఉండిపోయాడు. ఒక వేగన్‌లో ఒక చోటినుండి మరొక చోటికి తిరిగేవాడు. అతడు క్రీ.శ.382లో మరణించక ముందు గోత్‌ల భాషకు అక్షరాలను, లిపిని రూపొందించాడు. మరియు బైబిల్‌లో చాలా భాగం వారి భాషలోకి తర్జుమా చేశాడు. క్రీ.శ.410లో గోత్‌లు రోమాసామ్రాజ్యాన్ని ఆక్రమించుకొన్నప్పుడు వారిలో అధికులు క్రైస్తవులే. గోత్‌లు ఇతరుల ఆస్తులను గౌరవించే వారనీ అత్యున్నతమైన నైతిక విలువలు కలిగిన వారనీ అన్యులు కూడా అనేవారు.

## క్రీ.శ.313

క్రీ.శ.300 నాటికి రోమా సామ్రాజ్యంలో క్రైస్తవుల సంఖ్య ఎంతగా పెరిగి పోయిందంటే రోమా ప్రభుత్వం క్రైస్తవులను హింసించడం మానేసింది. కాన్‌స్టాంటిన్ చక్రవర్తి క్రైస్తవ్యాన్ని చట్టపరమైన మతంగా ప్రకటిస్తూ శాసనం చేశాడు. దానిని "ఎడిక్ట్ ఆఫ్ టాలరేషన్" అంటారు. ఇది క్రైస్తవ్యం పై చెడు ప్రభావాన్ని చూపింది.


Statue of Constantine

- చాలా మంది అవిశ్వాసులు సంఘాలలో చేరడం వల్ల సంఘాలు జీవం లేకుండా అయ్యాయి.
- క్రైస్తవ సంఘాలు రోమా సంస్కృతిని పాటించడం మొదలు పెట్టాయి.
- ఇతర దేశాలవారు తమదేశం లోని క్రైస్తవులు ద్రోహం చేస్తారని అనుమానించసాగారు.
- రోమీయులు కానివారు రోమా సంస్కృతిని పాటించాలని సంఘ నాయకులు కోరేవారు.
- సంఘ నాయకులు థియాలజీ మరియు రాజకీయాలను గూర్చి వాదించేవారు.

**2. మీ జత పని వారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి :**

మొదటిభాగంలో మొదటి 400 సంవత్సరాలు అనే అంశంలోని కార్యక్రమాలను కలిసి చదవండి. వాటినుండి ఏదో ఒకదాన్ని గాని కొన్నింటినిగాని ఎన్నుకొండి అటువంటివే మీ సమాజానికి సరిపోయే కార్యక్రమాలను తయారుచేసుకొండి.

మీరు శిక్షణనిచ్చి కాపరులుగా నియమించిన వారిని కలుసుకొండి వారికి ప్రాచీన సంఘ చరిత్రను బోధించండి లేదా వారికవసరమైన మరేదైనా అంశాన్ని బోధించండి.

**3. మీ జత పని వారితో కలిసి ఆరాధన కార్యక్రమాన్ని తయారు చేసుకొండి.**

యేసును గూర్చిన సువార్తను అపొస్తలులు ఎలా వ్యాపింపజేశారో తెలియజేసే వాక్యభాగాలు మొదటిభాగంలో నుండి చదవమని విశ్వాసులను కోరండి. క్రైస్తవ చరిత్రలో మొదటి 400 సంవత్సరాలలో విశ్వాసులు సువార్తను ఏవిధంగా పంచుకొన్నారో వివరించండి.

- వారు సువార్తను ఎలా తెలుసుకొన్నారో తెలిపే అందరితో అంశాలను పంచుకొమ్మని విశ్వాసులకు చెప్పండి.
- పిల్లలు తాము తయారుచేసుకొన్న నాటికను ప్రదర్శించాలి.
- **ప్రభురాత్రి భోజనాన్ని** ఆచరించడానికి ప్రకటన 3:20 చదవండి. "ద్వారం" గూర్చి క్లుప్తంగా వివరించండి.
- అందరు కలిసి మత్తయి 24:14 **కంఠస్థం చేయండి.**
- ఇద్దరు లేదా ముగ్గురుగా కూడి ప్రణాళికలు తయారుచేయండి ఒకరికొరకొకరు ప్రార్థించండి, ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net